# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ









తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :బుధవారం 14 మే 2025

DIGITAL EDITION

## కెటిఆర్ కు నాయకత్వం అప్పగిస్తే స్వాగతిస్తా..

ప్రజా గొంతుక డెస్క్ కేటీఆర్ కు పార్టీ నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తానని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే కార్యకర్తను తాను అని స్పష్టం చేశారువిషయాన్ని ఇప్పటికే తాను అనేక సార్లు చెప్పానన్నారు. ఈ రోజు తెలంగాణ భవన్లో హరీష్ రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశం కోసం సరిహద్దుల్లో యుద్ధం చేస్తుంటే.. రైతులు తమ పంట అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లో యుద్ధం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మాత్రం అందాల పోటీల్లో బిజీగా ఉన్నాడని ఫైర్ అయ్యారు. ధాన్యపు రాశుల చుట్టూ తిరగాల్సిన వారు అందాల రాశు ల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు.

## జవాన్ కుటుంబానికి జగన్ పరామర్శ

ప్రజా గొంతుక డెస్క్ వీర మరణం పొందిన మురళీ నాయక్ కుటుంబానికి మాజీ సిఎం, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి రూ.25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా కల్లితండాకు వెళ్లి..వీర జవాన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చి.. వైసిపి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.అనంతర



జగన్ మీడియాతో మాట్లాడుతూ.. జవాను మరణిస్తే ఆర్థిక సాయం చేసే సంప్రదాయం తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ఇదే విధానంను కొనసాగిస్తోందని.. ఇందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న చెప్పారు. మురళీ నాయక్ త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలని.. మురళీ నాయక్ కుటుంబానికి అన్ని విధాలా తోడుగా ఉంటామని అన్నారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన మురళీ నాయక్ ఆత్మకి శాంతి కలగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాని జగన్ పేర్కొన్నారు. కాగా, ఎపి ప్రభుత్వం ఇప్పటికే మురళీ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయం, ఐదు ఎకరాల భూమి, జిల్లా కేంద్రంలో ప్లాటు ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాగే, డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా వ్యక్తిగతంగా రూ.25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.

## ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ కుమార్

ప్రజా గొంతుక డెస్క్ ఇప్పటి వరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శిగా సందీప్‌కుమార్ కొనసాగుతూ వచ్చిన విషయం తెలిసిందే. అయితే రామకృష్ణారావు ఈ నెల 1న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. దీంతో



ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుంచి ప్రభుత్వం ఆయనను రిలీవ్ చేసింది. ఆ బాధ్యతలను సందీపకుమార్‌కు అప్పగించింది. ఆయన ప్రజాభవన్‌కు వెళ్లి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు

## చార్మినార్ చెంత ప్రపంచ సుందరీమణుల సందడి

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మిస్ వరల్డ్ 2025' పోటీలలో భాగంగా ఈ రోజు (మంగళవారం).. 190 దేశాలకు చెందిన అందాల భామలు చార్మినార్ దగ్గర సందడి చేశారు.ఇక్కడి (చార్మినార్) నుంచి వీరు హెరిటేజ్ వాక్ చేయనున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది.రాత్రికి చౌమహల్లా ప్యాలెస్‌లో డిన్నర్ ఏర్పాటు చేశారు. అంతకంటే ముందు వీరు చుడీ బజార్‌లో ఎంపిక చేసిన కొన్ని షాపులలో గాజులు, ముత్యాలహారాలు, అలంకరణ వస్తువుల షాపింగ్ చేయనున్నారు. అంతే కాకుండా వీరికి మెహందీ పెట్టడానికి కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.మిస్ వరల్డ్ పోటీల కోసం పలు దేశాల నుంచి తరలివచ్చిన అందగత్తెలు మంగళవారం సాయంత్రం చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్నారు. ఇక్కడి చారిత్రక కట్టడాలు, వ్యాపార, వాణిజ్య కేంద్రాలను పరిశీలిస్తూ ఉత్సాహంతో ఉరకలేశారు.



## 4 రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న 4 రోజుల పాటు ఉత్తర, దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ



వెల్లడించింది.మరోవైపు పగటి పూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా నమోదవుతాయని తెలిపింది. మే 14,15 తేదీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## తెలంగాణలో కొత్తగా 1000 ప్లే స్కూళ్లు..

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పిల్లలతల్లిదండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్స్ ఆగడాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది.మేరకు 2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ప్లే స్కూల్స్‌ను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వ బడులను ప్రైవేటు స్కూల్స్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. "ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా మార్చడమే మా లక్ష్యం. తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా, అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పిస్తాం," అని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రైవేటు స్కూల్స్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ ఉద్దేశమని అధికారులు తెలిపారు.





## ఊట్ల అయ్యప్ప స్వామి రెండవ వార్షికోత్సవ పూజలో పాల్గొన్న దాసరి శ్రీకాంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మే 13

జిన్నారం మండలం ఊట్ల గ్రామంలోని నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు రెండవ వార్షికోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు గ్రామ ప్రజలందరి పైన అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో ఊట్ల మాజీ సర్పంచ్ ఆంజనేయులు ఉపసర్పంచ్ రవి వీరయ్య గురుస్వామి జాంగిర్ రెడ్డి రాజు మహేష్ యాదగిరి లక్ష్మణ్ గోపాల్ సింహారెడ్డి సత్యనారాయణ మధు మహేష్ రాకేష్ మహేష్ మల్లేష్ సత్యనారాయణ నరసింహులు మరియు ఊట్ల అయ్యప్ప స్వామి భక్తులు గ్రామస్తులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాతృదినోత్సవం సందర్భంగా ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలింతలకు బేబీ కిట్ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ మే 13





పటాన్ చెరు పట్టణంలోని ఎన్ డి ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో మాతృదినోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్ మరియు పృథ్వీరాజ్ తల్లి శ్రీమతి మాదిరి తులసి లక్ష్మి బాలింతలకు అవసరమైన నిత్యవసర వస్తువులతో కూడిన బేబీ కిట్లను స్వయంగా పంపిణీ చేశారు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎండిఆర్ ఫౌండేషన్ చేపడుతున్న నిరంతర సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు ఈ సందర్భంగా మదర్స్ డే ప్రత్యేక కేక్ కట్ చేసి సమాజ నిర్మాణంలో తల్లుల పాత్రను గౌరవిస్తూ అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఆరోగ్య సంరక్షణ విద్య మహిళా శక్తీకరణ తదితర రంగాల్లో ఎన్ డి ఆర్ ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లో విశేషంగా ఆదరణ పొందుతున్నాయని ఈ సందర్భంగా పలువురు పాల్గొన్నవారు పేర్కొన్నారు కార్యక్రమంలో పృథ్వీరాజ్ పిన్ని ఏలేశ్వరు కల్పనా జఖీరా ఎండిఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి బల్దియా కమిషనర్ కి విన్నవించిన ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రజా గొంతుక న్యూస్ మే 13



పటాన్చెరు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రామచంద్రపురం భారతీ నగర్ పటాన్చెరు డివిజన్ల పరిధిలో అభివృద్ధి పనులు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు మంగళవారం హైదరాబాద్ లోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బల్దియా కమిషనర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు మూడు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు నిధుల సమస్యపై ఆయనకు వివరించారు ప్రధానంగా నూతన కాలనీలలో రహదారులు అంతర్గత మురుగునీటి కాలువలు పార్కుల ఏర్పాటు వీధి దీపాలు ఏర్పాటుకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు పలు కాలనీలలో నిధుల కొరత మూలంగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ కర్ణన్ త్వరలోనే నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు

## వికాసి కృషి సంకల్ప అభియాన్”

రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు ప్రజా గొంతుక న్యూస్ మే 13 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(కొత్తగూడెం జిల్లా) లోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో “వికాసి కృషి సంకల్ప అభియాన్” కార్యక్రమం మే 29వ తేదీ నుండి ప్రారంభం కానుంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐ సి ఏ ఆర్) సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జోన్ 12 వరకు 700 పైగా జిల్లాల్లో కొనసాగనుంది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. వి. లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు మరియు మంత్రిత్వశాఖ ఉద్యోగులు బృందాలుగా ఏర్పడి జిల్లాలోని వివిధ గ్రామాలకు చేరుకుంటారని తెలిపారు. వారు రైతులతో నేరుగా మాట్లాడి వ్యవసాయంపై వారి అవగాహనను మరింత పెంపొందించడంతో పాటు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త వంగడాలు మరియు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంపై కూడా రైతులకు అవగాహన కల్పిస్తారని ఆమె అన్నారు.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన “ల్యాబ్ టు ల్యాండ్” మంత్రాన్ని సహకారం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని డా. లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. వ్యవసాయం అభివృద్ధి చెందాలని మరియు రైతులు దాని నుండి ప్రత్యక్ష ప్రయోజనం పొందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని ఆమె వివరించారు.జిల్లా వ్యాప్తంగా మే 29 నుండి ప్రారంభం కానున్న ఈ “వికాసి కృషి సంకల్ప అభియాన్” కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా డా. వి. లక్ష్మీనారాయణమ్మ కోరారు. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.




## కొండగట్టు లో కొనసాగుతున్న భక్తుల రద్దీ

ప్రజా గొంతుక /మల్యాల

మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు మంగళవారం భక్తులు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. దీంతో ఆలయంలో రద్దీతో భక్తుల సందడి నెలకొంది. పెద్ద హనుమాన్ జయంతి సమీపిస్తున్నది తరుణంలో భారీగా దీక్షపరులు స్వామివారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకొని మాల విరమణ చేసి పయనం అవుతున్నారు. వేసవి కాలం కావడం తో అటు సాధారణ భక్తులు కూడా విచ్చేసి స్వామి వారికి తల నీలాలు సమర్పించి,కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# మే 20 న, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి .సిఐటియుజిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ పిలుపునిచ్చారు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గంలోని,చండూర్ మండలంలోసిఐటియు జిల్లా నాయకులు జెరిపోతుల ధనంజయ మాట్లాడుతూ,




కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కోరుతూ మే 20న, కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ పిలుపునిచ్చారు.మంగళవారం చండూరు మండల కేంద్రంలో మే 20న జరిగేదేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా గోడ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నారని ఆయన అన్నారు. వ్యవసాయ మార్కెట్లో హమాలీలు, దడువాయిలు, స్వీపర్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఐకెపి హమాలీలు, రైస్, ఆయిల్ ,దాల్ ,మిల్లుల హమాలీలు, స్టీల్, సిమెంట్ ,ఫర్టిలైజర్, కిరాణం తదితర బజార్ అమాలీలు, ప్రభుత్వ రంగాలైన ఎస్ డబ్ల్యూ సి, సిడబ్ల్యూ సి, గోదాము హమాలి లు సివిల్ సప్లై అమాలీలు, బేవరేజెస్ అమాలీలు, ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎఫ్సీఐ, రైల్వే గూడ్స్ షెడ్ హమాలీలు తదితర సంఘటిత అసంఘటిత రంగాలలో ఎగుమతి దిగుమతి పనులు చేస్తూ తమ రక్తాన్ని చెమటగా మార్చి సరుకుల రవాణాలో కీలక భూమిక పోషిస్తున్నారని ఆయనఅన్నారు. ఇంత చాకిరి చేస్తున్న అమాలీలకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సామాజిక భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ ,బోనస్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. కార్మిక వర్గానికి స్వాతంత్రానికి ముందు తర్వాత పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో తమకున్న మందబలంతో ఆమోదింప చేస్తుందని ఆరోపించారు. ఈ కోడ్స్ అమలయితే కార్మిక హక్కులన్నీ హరించిపోతాయని రెండు సంవత్సరాలకు ఒకసారి యజమానులతో భేరసారాలు ఆడి హమాలీల కూలి రేట్లు పెంచుకునే సాంప్రదాయం లేకుండా పోతుందని, సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితంగా సమ్మె చేసే హక్కు ,ఉమ్మడి భేరసారాల హక్కులు లేకుండా పోతాయని అన్నారు.హమాలీల రక్షణ కోసం భవన నిర్మాణ కార్మికుల వలె హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం గుర్తింపు కార్డులు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ పిల్లలకు స్కాలర్షిప్లు ప్రమాద బీమా తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని అయినా అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.హమాలీల సంక్షేమం కోసం కొన్ని కొత్త హక్కులు కల్పించాలని పోరాటం చేస్తుంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం సౌకర్యాలు కల్పించకపోగా ఉన్న వాటినే లేకుండా చేసి బ్రిటిష్ కాలం నాటి బానిసత్వంలోకి నెట్టాలని చూస్తుందని ఆరోపించారు. ఇండ్లు లేని నీరు పేద హమాలీల అందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి కేంద్రం 10 లక్షలు రాష్ట్రం 500000 ఆర్థిక సహాయం అందించి హమాలీ కాలనీలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని పని ప్రదేశాలలో మంచినీరు విశ్రాంతి గదులు సైకిల్ చెట్లు మరుగుదొడ్లు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని పని ప్రదేశాల్లో ప్రమాదంలో మరణించిన హమాలీ కార్మికులకు 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ..ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అమాలి కార్మికులందరూ సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని మే 20 న, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని ఆయనపిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం నాయకులు బల్లెం స్వామి, ఈరటి వెంకటయ్య,హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సాయం కృష్ణయ్య, శేఖర్, నాగేష్,

# మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మే :13




కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సి ఐ టి యు మండల కన్వీనర్ కోమాండ్ల గురువయ్యకార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం నిడమనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గత వందేళ్ళ క్రితం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు.దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికొద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది.కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్మిక వాడల్లో,పని ప్రదేశాల్లో కరపత్రం, జీప్ జాతాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొడ్డు లింగయ్య, గణపతి వెంకటయ్య, గణపతి సైదులు, మల్లయ్య, ఆవుల కిషన్, కొత్త వెంకటయ్య, చిట్టి మల్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# అడవిదేవులపల్లి మండలం మొలకచెర్ల గ్రామంలో క్షుద్ర పూజల కలకలం..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా: మే: 13

నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం మొలకచెర్ల గ్రామంలో క్షుద్ర పూజల కలకలం.. మైసమ్మ గుడి ఎదుట ముగ్గులు వేసి దున్నపోతును బలి ఇచ్చిన ఆనవాళ్లను గుర్తించిన స్థానికులు..స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన పోలీసులు క్షుద్ర పూజల కలకలంతో భయాందోళనకు గురవుతున్న గ్రామ ప్రజలు.



# ప్రాచీన కలలకు చేయూతను అందిస్తున్న బుర్ర మురళి గౌడ్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 13 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో ఈనెల 16, 18 తేదీలలో ఎల్లమ్మ కథ చెప్పనున్నారు దానికోసం వారు చాలా రోజుల నుండి నేర్చుకోవడం జరిగింది.కనుమరుగైపోతున్నంటి కళాకారుల నాట్య కథలు (ఎల్లమ్మ కథ) పిల్లుట్ల గ్రామంలో కళాకారుల బృందాని ప్రోత్సహిస్తూ వారికి తనవంతుగా 5000 వేల రూపాయలు బహుమతి రూపంలో అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్. నేటి ఆధునిక కాలంలో ప్రాచీన కళాకారులను ప్రభుత్వం గుర్తించి, ప్రాచీన కళాలకు పూర్వ వైభవం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మిడాల శంకర్ , పిల్లి మధు , పెద్దపులి సతీష్,బాసంపల్లి నరసింహులు , తలారి హనుమంతు,గులేగారి రవి , పిల్లి నరేష్ , మస్కూరి కన్నయ్య,కమ్మరి వినయ, సంద్ర విష్ణు, కొత్తపల్లి నాగేష్ , బెస్త శ్రీకాంత్ మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం.

అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 13:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,రత్నపూర్ గ్రామంలో (బొగ్గుల) గుట్ట సాయిలు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధులనుండి 5000 వేల రూపాయలు ఆ కుటంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, చిక్కుడు బాలేష్, దొడ్ల భూమయ్య దొడ్ల సాయిలు దొడ్ల మల్లేష్ గంట శ్రీనివాస్, బొగ్గుల శ్రీకాంత్ దొడ్ల అశోక్ గుట్ట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టుశ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నడిప్యూటీసీఎంసతీమణి

ప్రజా గొంతుక/మల్యాల

మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మంగళవారం రాష్ట్ర డిప్యూటీ సి.ఎం బట్టి విక్ర మార్క సతీమణి, కుమారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ స్థానాచార్యులు కపిందర్, ఉప ప్రధానార్చకులు చిరంజీవి ఆలయ అధికారులు అశోక్, పర్యవేక్షకులు హరహర నాథ్, చంద్ర శేఖర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. మీ భవిష్యత్తును భద్రపరచండి

కొత్తగూడెంలో సేఫ్టీ డ్రైవింగ్, హెల్మెట్ ప్రాముఖ్యతపై కార్మికులకు అవగాహన సదస్సు
ప్రజా గొంతుక న్యూస్, మే 13 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో మంగళవారం కార్మికులకు సేఫ్టీ డ్రైవింగ్ మరియు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్లు ఏ. ఉపేందర్ బాబు మరియు టీ. అనిల్ కుమార్ హాజరయ్యారు. వర్క్ ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్లు మాట్లాడుతూ, వర్క్‌షాప్ కార్మికులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అంతేకాకుండా, రాంగ్ రూట్‌లో వాహనాలను తిప్పకూడదని, వర్క్‌షాప్ నేషనల్ హైవే పక్కనే ఉండటం వల్ల రోడ్డు మలుపుల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు. రోడ్డుపై వచ్చే వాహనాలను ఒకటికి రెండుసార్లు గమనించి, నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే యూ-టర్న్ తీసుకోవాలని సూచించారు.డ్రైవింగ్ చేసే సమయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని, పూర్తి జాగ్రత్తతో వ్యవహరిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని వారు హితవు పలికారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా డ్యూటీకి హాజరై, క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ట్రిపుల్ డ్రైవింగ్ మరియు హెల్మెట్ ధరించకుండా డ్యూటీకి వస్తే కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. “మన రక్షణ మన బాధ్యత, మన రక్షణ మన కుటుంబ భద్రత” అనే విషయాన్ని వారు స్పష్టం చేశారు.వర్క్ ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ, కార్మికులందరూ యాజమాన్యం సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా , ఫోర్‌మెన్‌లు వెంకట్రామ్, రవి, రోషన్, భానుచందర్ మరియు అన్ని సెక్షన్ల కార్మికులు, అప్రెంటిస్‌లు పాల్గొన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.




# ఎంపీవద్దిరాజుమాతృమూర్తి వెంకటనర్సమ్మకు ఘన నివాళులు

ప్రజా గొంతుక /ఇనుగుర్తి /మే/ 13

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాతృమూర్తి వెంకటనర్సమ్మకు తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.వెంకటనర్సమ్మ 11వ వర్ధంతి (తద్దినం) సందర్భంగా స్వగ్రామం ఇనుగుర్తిలో మంగళవారం ఆమె కుమారులు కిషన్, దేవేందర్, రవిచంద్ర, వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు చేసి పిండ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వద్దిరాజు సోదరులు తమ తల్లిదండ్రులు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం నెలకొల్పిన స్మృతివనాన్ని సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి వారి విగ్రహాలకు పూలుజల్లి,కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు,గత స్మృతులను నెమరు వేసుకున్నారు.స్మృతివనాన్ని వద్దిరాజు కమలమ్మ,వద్దిరాజు కిషన్-శశిరేఖ,వద్దిరాజు దేవేందర్ -ఇందిర,వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మీ,వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి,వద్దిరాజు మోహన్ -వాసవి,వద్దిరాజు వెంకటేశ్వర్లు(పోలీస్) -పద్మ,వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు శ్రీనివాస్ (గడ్డి),శీలం సత్యనారాయణ -లక్ష్మీ, సంగిశెట్టి సోమయ్య, సంగిశెట్టి శంకర్, సంగిశెట్టి ప్రభాకర్,ఆకుల గాంధీ,ఆకుతోట ఆదినారాయణ,వనం నాగయ్య తదితరులు సందర్శించి నారాయణ-వెంకటనర్సమ్మ విగ్రహాలకు పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. తమ తల్లి తద్దినం (వర్ధంతి) సందర్భంగా వద్దిరాజు సోదరులు పలువురు బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు,కొంత నగదు అందజేసి గౌరవించారు,సుమారు 1,000మంది పేదలకు అన్నదానం చేశారు.



# ఎంపీ వద్దిరాజు చేయూత

ప్రజా గొంతుక /ఇనుగుర్తి /మే/ 13



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా, ఇనుగుర్తికి చెందిన కుంచాల పుల్లయ్య కుమారుడు లక్ష్మణ్ రాజ్ బ్రెయిన్ సర్జరీ కోసం అవసరమైన 2 లక్షల రూపాయల ఏల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. ఆయన అనారోగ్యానికి గురైనట్లు తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా డైరెక్టర్ డాక్టర్ బీరప్పకు ఫోన్ చేసి చెప్పారు. బీరప్ప సూచనతో ఎంపీ రవిచంద్ర 2 లక్షల రూపాయల ఏల్వోసీ మంజూరు చేయించి తన పీఏ ధనుంజయ్ ద్వారా అందుకు సంబంధించిన పత్రాన్ని మంగళవారం లక్ష్మణ్ రాజు భార్య జ్యోతికి అందజేశారు.

# వికలాంగులన్యాయపరమైనడిమాండ్లను నెరవేర్చండి

ఎన్పీఆర్డి ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ఎదుట భారీ ధర్నా %-% 49 డిమాండ్లు సమర్పణ

శాద్‌నగర్, మే 13 (ప్రజా గొంతుక):




తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల సమస్యల పరిష్కారానికి నేషనల్ ప్లాట్‌ఫాం ఫర్ రైట్స్ ఆఫ్ ద డిసేబుల్ (ఎన్పీఆర్డి) ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీగా ధర్నా నిర్వహించారు. "సామాజిక భద్రత కల్పించండి", "రిజర్వేషన్లు అమలు చేయండి", "కమిషన్ ఏర్పాటు చేయండి" వంటి నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా ఎన్పీఆర్డి నేతలు ప్రభుత్వానికి 49 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. డైరెక్టరేట్ జీఎం ప్రభంజన్ రావు వినతిపత్రాన్ని స్వీకరించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమైన డిమాండ్లు:వికలాంగులందరికీ పింఛను కల్పించాలి (ప్రస్తుతం 4.9 లక్షల మందికే అందుతోంది)2016 %ꯂꯥꯖꯤ% చట్టం, 2017 మెంటల్ హెల్త్ యాక్ట్‌ను అమలు చేయాలిఉద్యోగాల్లో రిజర్వేషన్లు, పదోన్నతులు అమలు చేయాలిమహిళా వికలాంగులపై లైంగిక వేధింపులకు కఠిన చర్యలు తీసుకోవాలి ప్రతి మండలంలో భవిత్ సెంటర్లు, ప్రత్యేక కమిషన్ ఏర్పాటుఎండింగ్‌లో ఉన్న వివాహ ప్రోత్సాహాలను విడుదల చేయాలిఎన్షన్‌ను రూ.6000కు పెంచాలిబీ తీవ్ర వైకల్యం ఉన్నవారికి రూ.25,000 ప్రత్యేక అలవెన్స్ఉపాధి హామీ పథకంలో 150 రోజుల పని, ప్రత్యేక డ్వాక్రా గ్రూపుల ఏర్పాటుడిజిటల్ రైల్వే కార్డులు, 5% సాంస్కృతిక ఉద్యోగాల్లో రిజర్వేషన్ఇంటర్, డిగ్రీ స్థాయిలో ప్రత్యేక గురుకుల విద్యాసంస్థల ఏర్పాటుఎన్పీఆర్డి రాష్ట్ర కార్యదర్శి యం. అడివయ్య, అధ్యక్షుడు కె. వెంకట్, కోశాధికారి ఆర్. వెంకటేష్, నాయకులు సి. సాయమ్మ, జె. రాజు తదితరులు పాల్గొన్నారు. వికలాంగుల హక్కుల కోసం ప్రభుత్వాన్ని నడిపించేందుకు ఎన్పీఆర్డి దీక్షతో ముందుకెళ్తుందని వారు పేర్కొన్నారు.

# వికలాంగులకుఅంత్యోదయకార్డులువెంటనే ఇవ్వాలి

వికారాబాద్ జిల్లా దోమ తాసిల్దార్ కార్యాలయం ముట్టడి %-% గిద్దె రాజేష్ డిమాండ్

వికారాబాద్, మే 13 (ప్రజా గొంతుక):




తెలంగాణలో అర్హులైన వికలాంగులందరికీ వెంటనే అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా దోమ మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం సంఘం మండల అధ్యక్షుడు చుక్కయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో గిద్దె రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, "తెలంగాణలో లక్షలాది మంది వికలాంగులు తీవ్ర ఇబ్బందుల్లో జీవిస్తున్నా, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో ఆసరా పింఛను అందుకుంటున్న ప్రతి వికలాంగురికి అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని, తమిళనాడు తరహాలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలని" కోరారు. వికలాంగుల పెన్షన్ రూ.6000కి పెంచాలి. ఆర్టీసి లో 100% రాయితీతో ఉచిత ప్రయాణం కల్పించాలి. బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. వికలాంగుల ఉద్యమాలను అణచివేయాలన్న కుట్రలు వద్దని హెచ్చరిస్తూ, సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం నడుచుకోవాలని గిద్దె రాజేష్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్, నాయకులు లక్ష్మయ్య, చంద్రయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హనుమాన్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగలవారం రోజు సమావేశము అయ్యారు. ఈనెల 22వ తేదీన హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా చేయడానికి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్దలు భీమిడి మోహన్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, వెంకటేశం,గోవర్ధన చారి, నర్సింహాచారి,నాను నాయక్ వెంకట్ రెడ్డి,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,ఎల్లయ్య,లింగా చారి, తడక అమర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,శంకర్ నాయక్,పబ్బు రవీందర్,మెట్టు రామచంద్రారెడ్డి,రాజు,మధు చారి,భీమిడి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ వెంటనే తీసివేయాలి – దబ్బటి శేఖర్


ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



సామాజిక కార్యకర్త , సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం రేషన్ కార్డు కలిగి ఉండి నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కొన్ని లక్షల మంది ఎన్నో ఆశలతో రాజీవ్ యువ వికాసం అప్లై చేసుకున్నారు ఈ మధ్యకాలంలో సిబిల్ స్కోర్ ఉంటేనే లోన్ ఇస్తామని అనడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని పేద ప్రజలను అర్థం చేసుకోవాలి అని సిబిల్ స్కోర్ ను వెంటనే తీసివేయాలని రాజీవ్ యువ వికాసం పథకం అప్లై చేసుకున్న ప్రజలు పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేసి అర్హులైన వారందరికీ లబ్ధిదారులను ఎంపిక చేయాలని పత్రిక ప్రకటనలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పెళ్లిరోజుసందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుకు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు మధిర పారిశ్రామికవేత్త మంచి మనసున్న మహారాజు ఆదరణ సేవ ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమానికి ఎంతో సహాయంగా ఉంటూ మధిరలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కోన జనార్దన్ రావు పార్వతీదేవి పెళ్లిరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండు స్వీట్లు మహోన్నతమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన జనార్దన్ రావు పార్వతి దేవికి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

# స్ఫూర్తి ప్రదాత ఏరియా జిఎం ఎం షాలెం రాజు

ప్రజా గొంతుక న్యూస్ మే 13 / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా బొగ్గు గనుల ప్రాంతం ఎల్లప్పుడూ శ్రమ, పట్టుదల, నిబద్ధతకు నిలువుటద్దం. ఇక్కడ సింగరేణి కాలరీస్‌లో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఒక ప్రత్యేక వ్యక్తి జనరల్ మేనేజర్ ఎం షా లెం రాజు , ఆయన తన పని పట్ల అంకితభావం, కార్మికుల పట్ల మానవత్వం, సంస్థ అభివృద్ధి పట్ల తపనతో అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందారు. గని లోపలి చీకటి ప్రపంచం నుండి వెలుగులోకి వచ్చిన ఈ అధికారి, తన జీవితాన్ని సింగరేణి అభివృద్ధికి అంకితం చేశారు. సింగరేణి కాలరీస్ లో కొత్తగూడెం ఏరియాలో ఎగ్జిక్యూటివ్ గా 1998 జులై 12న తన ఉద్యోగ బాధ్యతను ప్రారంభించి అంచలంచెలుగా ఎదుగుతూ సింగరేణి కాలరీస్ లోని వివిధ ఏరియాల్లో తన సేవలు అందిస్తూ 2015 మే 7 మణుగూరు ఏరియాలో జనరల్ మేనేజర్ తన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాడు అక్కడితో ఆగిపోకుండా 2022 మే 6 ఇల్లందు ఏరియాకు జియం గా బాధ్యతలు స్వీకరించాడు అనతి కాలంలోనే 2023 జూన్ 19 కొత్తగూడెం ఏరియాకు జనరల్ మేనేజర్ గా నియమితులయ్యారు తన ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ జనరల్ మేనేజర్ స్థాయికి చేరుకోవడం ఆయన అకుంఠిత దీక్షకు నిదర్శనం. ప్రతి కార్మికుడి కష్టం ఆయనకు తెలుసు. వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారికి అండగా నిలవడం ఆయన నైజం. కేవలం పరిపాలనా దక్షతతోనే కాకుండా, మానవీయ కోణంలోనూ ఆయన ప్రత్యేకమైన వ్యక్తి. కార్మికుల సమస్యలను ఓపికగా వినడం, వారికి సాధ్యమైనంత వరకు సహాయం చేయడం ఆయన కర్తవ్యంగా భావిస్తారు. తన కార్యాలయంలో ఎప్పుడూ చిరునవ్వుతో కనిపించే ఆయన, కార్మికుల్లో ఒక నమ్మకాన్ని, భరోసాని నింపుతారు. కింది స్థాయి ఉద్యోగులతో సైతం ఆప్యాయంగా మాట్లాడటం ఆయన గొప్పతనం. పని విషయంలో ఆయన ఎంతో కఠినంగా ఉంటారు. నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడంలో ఆయన ఎప్పుడూ రాజీపడరు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, ఉత్పత్తిని పెంచడానికి ఆయన నిరంతరం కృషి చేస్తారు. బొగ్గు గనుల భద్రత విషయంలో ఆయన తీసుకునే చర్యలు ప్రశంసనీయం. ప్రతి ఒక్క కార్మికుడి ప్రాణం ఆయనకు ఎంతో విలువైంది. సింగరేణి కాలరీస్ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో కీలకం. ఆయన నాయకత్వంలో అనేక నూతన ప్రాజెక్టులు విజయవంతంగా అవుతున్నాయి పర్యావరణ పరిరక్షణకు ఆయన తీసుకుంటున్న చర్యలు భవిష్యత్తు తరాలకు మార్గనిర్దేశకం. స్థానిక ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, వారి అభివృద్ధికి కూడా ఆయన తన వంతు సహకారం అందిస్తున్నారు. కుటుంబానికి సమయం కేటాయించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. తన పిల్లలకు మంచి విలువలు నేర్పడంతో పాటు, సమాజంలో బాధ్యతగల పౌరులుగా ఎదగడానికి ఆయన స్ఫూర్తినిస్తారు. తన భార్యకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, కుటుంబ బంధాలను పటిష్టం చేస్తారు. కొత్తగూడెం సింగరేణి ప్రాంతంలో ఆయన ఒక స్ఫూర్తి ప్రదాత. తన నిబద్ధత, నిజాయితీ, మానవత్వంతో ఆయన అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఇలాంటి అధికారులు సింగరేణికి మాత్రమే కాదు, సమాజానికి కూడా ఆదర్శం. ఆయన చేస్తున్న కృషికి అభినందనలు తెలుపుతూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిద్దాం.

# మునుగోడు 60 - 70 సంవత్సరాలు గా చాలా వెనుకబడి ఉంది

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న కరెంటు సమస్యలు విద్యుత్ పనుల అభివృద్ధి పై మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులతో కలిసి హైదరాబాదులోని టీజీ ఎస్పీడీసీఎల్ రాష్ట్ర కార్యాలయంలో సిఎండి ముషారఫ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సమీక్ష సమావేశంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లో వోల్టేజి సమస్య,అదనపు ట్రాన్స్ఫార్మర్ల కేటాయింపు, అదనపు సబ్ స్టేషన్ ల నిర్మాణం,లూజు లైన్ల సమస్యలు,గృహాలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల పైన ప్రమాదకరంగా ఉన్న కరెంటు వైర్లు తొలగింపు సమస్యలతోపాటు మరికొన్ని సమస్యలను సీఎం డి ముషారఫ్,యాదాద్రి నల్గొండ జిల్లాలకు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్య నాయకులు చెప్పిన సమస్యలను సావధానంగా విన్న సిఎండి ముషారఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న యాదాద్రి నల్గొండ జిల్లాల విద్యుత్ అధికారులను ఆదేశించారు.నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంటు ఇచ్చే విధంగా రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం విద్యుత్ శాఖలో సమూలమైన సంస్కరణలు తీసుకొస్తుందని.ఆ సంస్కరణలు మొదట మునుగోడు నియోజకవర్గం నుండి మొదలుపెట్టాలని, మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని విద్యుత్ అభివృద్ధి పనులు చేయాలని సిఎండి ముషారఫ్ ని కోరారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని ఉన్న కరెంటు సమస్యలు పరిష్కరించడానికి 34 కోట్ల రూపాయల అవసరమవుతున్నాయని, ప్రత్యేక దృష్టితో 34 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలని ముఖ్య నాయకులతో కలిసి సీఎండి ముషారఫ్ కి వినతి పత్రం అందజేసిన కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి.విద్యుత్ శాఖలో పనిచేసే అధికారులు విధుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,వేధించి ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న విషయాలు నా దృష్టికి వచ్చాయని దీనివల్ల ప్రజాప్రతినిధులుగా మాకు ,ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు.. దయచేసి ఎవరైతే అవినీతి పాల్పడుతున్నారో వారి పైన కఠిన చర్యలు తీసుకోని స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎండి ముషారఫ్ ని కోరారు.మునుగోడు పైన ప్రత్యేక దృష్టి ఉంటుందని, వ్యవసాయ పొలాల మధ్యన ఉన్న ట్రాన్స్ఫార్మర్స్ వెంటనే మార్పిస్తామని, ట్రాన్స్ఫార్మర్ల ఎత్తు పెంచాల్సిన అవసరం ఉందని సిఎండి ముషారఫ్ అన్నారు.అగ్రికల్చర్ డిపిఆర్లకు ఏబి స్విచ్లు మొత్తం పెంచుతామని,మే నుండి జూన్ మధ్యలో ఏబీ స్విచ్లు మొత్తం రిపేర్ చేయాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు.మునుగోడుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పిన సిఎండి ముషారఫ్ కి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ సమావేశంలో నల్గొండ యాదాద్రి జిల్లాల విద్యుత్ అధికారులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# లెంకలపల్లి గ్రామంలో గ్రామ శాఖ మహాసభ కామ్రేడ్ బోడ బిక్షం అధ్యక్షతన జరిగినది.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):





మర్రిగూడ మండల్ లెంకలపల్లి గ్రామంలో సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కామ్రేడ్ ఈదుల బిక్షం రెడ్డి గారు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి గ్రామంలో పార్టీని బలోపేతం చేసుకోవాలని, రాబోవు స్థానిక ఎన్నికలలో మన పార్టీ సత్తా చూపాలని, కార్యకర్తలు అందరూ చురుకుగా ఉండాలని, 31వ తేదీ న,జరిగే మండల మహాసభకు మన గ్రామం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కామ్రేడ్ జక్కల అంజయ్య పాల్గొని గ్రామంలో మన పార్టీని బలోపేతం చేసుకోవాలని, సానుభూతిపరులను పార్టీలోకి ఆహ్వానించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం నూతన గ్రామ కార్యదర్శిగా బోడ అంజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈదుల బిక్షం రెడ్డి, బోడ అంజయ్య, ఏర్పుల సంజీవ, తిప్పర్తి శ్రీరాములు, అంజయ్య , ఇస్తారి, ఏర్పుల ఎల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు...

గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు నూతన కమిటీలు...

ప్రజా గొంతుక /కేసముద్రం/ మే/ 13



లక్ష్మీ సాయి గార్డెన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణం సన్నహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన లిమహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ అబ్జర్వర్ పోట్ల నాగేశ్వర్ రావు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అబ్జర్వర్ శ్రీమతి కూచన రవళి రెడ్డి సందర్భంగా పోట్ల నాగేశ్వర్ రావు రవళి రెడ్డి మాట్లాడుతూ:-పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మేమందరం కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గారుపిసిసి మెంబర్ దస్రు నాయక్, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,పోలేపాక నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ ఆయూబ్ ఖాన్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోలేపెల్లి మహేందర్,కార్యకర్తలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# మతమార్పిళ్లను నిరోధించాలన్న పిటిషన్

కొట్టివేసిన సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



మతమార్పిళ్లను నిరోధించాలన్న పిటిషన్ ను కొట్టివేసిన సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం చేస్తున్నట్లు తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని శాంతినగర్, సూర్యాపేట బేతెస్థ మినిస్ట్రీస్ క్యాంపస్ నందు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలే ఏప్రిల్ 8 న న్యూఢిల్లీ భారదేశంలో 18 సంవత్సరాలు నిండిన ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు నని సుప్రీమ్ కోర్టుపేర్కొందని, మతమార్పిళ్లను నిరోదించాలన్న పిటిషన్ కొట్టివేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్టు తీర్పు ఇవ్వడమం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు, రాజ్యాంగం తోనే దేశం అభివృద్ధి చెందుదని, భారతదేశంలో పౌరులందరికీ మతస్వాతంత్ర్యపు హక్కును, అధికరణలు (ఆర్టికల్స్) 25, 26, 27, 28 ల ప్రకారం ఇవ్వబడిందనీ. ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం సెక్యులరిజం సూత్రాలను స్థాపించుటకు ఉద్వేశించినవి.భారత రాజ్యాంగం ప్రకారం , భారతదేశంలోని అన్ని మతాలు సమానమే, ఏ మతమూ ఇతర మతంపై ప్రాధాన్యతను కలిగి లేదనీ. ప్రతి పౌరుడు తన ఇష్టానుసారం మతాన్ని అవలంబించుటకు స్వేచ్ఛ కల్పింపబడ్డాడు అనీ, పౌరులు తమ మతాలగూర్చి ఉపన్యసించవచ్చు, అవలంబించవచ్చు, మతవ్యాప్తికొరకు పాటుపడవచ్చుననీ 25 వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు అనీ సుప్రీమ్ కోర్టు తీర్పు తేల్చి మరొకసారి చెప్పిందని అన్నారు.ఈ కార్యక్రమం లో సువార్త చర్చి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యాం ప్రసాద్, బిషప్ డా ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, పాస్టర్ రాజు ఉటుకూరి, రెవ డా పంది మార్క్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ కె. లాజర్, యం. రూబెన్, పి. వి. బోయాజ్, డికెన్ ఫాదర్ శ్యాగ యాకోబు, ప్రేమ్ సాగర్, కొమ్ము హెూసన్నా, బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ విడుదల

ప్రజా సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నాలి అంబేద్కర్ విగ్రహ కమిటీ పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ తిరుమలాయపాలెం.





ఈనెల 16వ తారీకు జరగబోయే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ప్రజాసంఘాలు యువకులు అంబేద్కర్ వాదులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని . హస్నాబాద్ గ్రామ విగ్రహ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఈ నెల 16న ఆవిష్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. కమిటీ ఆధ్వర్యంలో. ఈ కార్యక్రమం యొక్క కరపత్రాలు మరియు వాల్ పోస్టర్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ సుధీర్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎస్సై కూచిపూడి జగదీశ్, మీద పార్టీ నాయకుల చేతుల మీదుగా వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు,ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల పరిధిలో వివిధ గ్రామాల నుంచి అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచే చైతన్యవంతులు ప్రజాసంఘాల నాయకులు యువకులు పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని.. ఈ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని. వారు కోరారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాగి వెంకట్, (ప్రొఫెసర్) మాగి వెంకటయ్య, మాగి లక్ష్మయ్య, యాతాకుల నగేష్ ,కొమ్ము శ్రీను పోలే పొంగు వెంకటేశ్వర్లు, అనుబత్తుల వెంకటనారాయణ, కొమ్మ నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు,



# జగ్గారెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు జగ్గారెడ్డి బీజేపీ ఎంపీ,ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బీజేపీ కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించినారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు,ఘనపురం వెంకటయ్య మాట్లాడుతూ జగ్గారెడ్డి నిన్నటి వరకు బీసీ మంత్రం జపించిన కాంగ్రెస్ పార్టీ నేడు అదే బీసీ కులానికి చెందిన ఈటల రాజేందర్ పైన నోటికి వచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.నువ్వు ఎమ్మెల్యేగా ఓడిపోయి ఎలాంటి పదివి లేక రేవంత్ రెడ్డి మెప్పు కోసం మతి స్థిమితం తప్పి మాట్లాడుతున్నావని హెద్దెవా చేశారు.బిడ్డా నీవ్వు నీ జీవితంలో 4 పార్టీలు మారినా నువ్వు నేడు ఒక నిజాయితీ గల బీసీ నాయకుని పై అవాకులు పేల్చడం నీ తెలివి తక్కువ తనం అని హెచ్చరించారు. ఒకప్పుడు నువ్వు రేవంత్ పై ఇష్టరీతినా మాట్లాడి ఇప్పుడు బీసీ నాయకునితో పెట్టుకున్నావ్.బిడ్డా ఖబడ్దార్ వెంటానే ఈటల రాజేందర్ కు క్షమాపణ చెప్పకపోతే గ్రామాల్లో తిరగానీయమని అన్నారు.మొదట నువ్వు మీ పార్టీ ఇచ్చిన ఉచిత వాగ్దానాలు నెరవేర్చు లేకపోతే ప్రజలే మీమల్ని ప్రజలు బట్టలుడదీసి కొట్టే రోజులు వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ జానకీ రాం,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు హన్మంతు,పోమాల నరేష్, ఉపాధ్యక్షులు కొండా అంజి,పుట్ట పాటి అంజి%%,బెందురు అంజి, ప్రసాద్ రావు,ధనుంజయ్,పాండు నాయక్,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపుల పై ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 13 :

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని పలు గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మండలంలోని గోమారం, సికిందలాపూర్, చంది గ్రామాలలో తనిఖీలు చేపట్టిన అధికారులు గోమారంలోని షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

# మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మరియు ఏఐసిసి నల్లగొండ జిల్లా అబ్జర్వర్ అహ్మద్ నజీర్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం లో



ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది... ఇట్టి సమావేశంలో హాజరై పార్టీ బలోపేతం చేసే దిశగా చర్చించడం జరిగింది.మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులతో పార్టీ బలోపేత%శీ% చేసే దిశగా బూత్ కమిటీ నుండి గ్రామస్థాయి మండల స్థాయి మున్సిపాలిటీ మరియు నియోజకవర్గస్థాయి కమిటీలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసుకొని పార్టీ బలోపేతాని కృషి చేయాలని మన గౌరవ ఏమ్మెల్సీ మరియు డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ గారు సూచించి చర్చించడం జరిగింది..అదేవిధంగా గ్రామాలస్థాయిలో మరియు మండలస్థాయిలో కమిటీల ఏర్పాటు చేసుకుంటేనే సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని అదేవిధంగా ప్రతి కార్యకర్తకు మనోధైర్యాన్ని ఇచ్చే దిశగా పని చేసుకుంటే అటు పార్టీకి క్యాడర్కు గట్టి భరోసాగా ఉంటుందని తెలియజేశారు.జై భీమ్,జై భాపు,జై సంవిధనఅనే నినాదం తో ముందుకు సాగాలని చర్చించడం జరిగింది..అదేవిధంగా పూర్తి స్థాయిలో గ్రామకమిటీలు పూర్తి చేయాలనీ,భూత్ కమిటీలను కూడా పూర్తి చేయాలనీ,నిర్వీర్యం చేయకూడదని,అదేవిధంగా మండల కమిటీలను మరియు బ్లాక్ కాంగ్రెస్ కమిటీలను అన్ని%శీ%టిని సకాలంలో పూర్తి చేయాలనీ,యూత్ కాంగ్రెస్, మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులను, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త, అన్ని స్థాయిల ఆర్గనైజషన్, నాయకులను,గుర్తించి పార్టీ పటిష్టతను గౌరవాన్ని పెంచాలని అన్ని మండలాల నాయకులతో మరియు బ్లాక్ కాంగ్రెస్ నాయకులతో చర్చించడం జరిగింది.అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రగతి బాట ప్రజా ప్రభుత్వ విజయాలు,ప్రగతి పదం,సకల జన హితంప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలలోకి తీసుకుపోవాలని చర్చించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ప్రగతి బాటఅనే పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది...ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, మరియు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాలొగొనడం జరిగింది.

# సూర్యాపేట డిఎంహెచ్ఓ డా. కోటా చలం చుట్టూ గట్టిపట్టు

నకిలీ డాక్టర్లు స్కాన్ సెంటర్లకు అక్రమ అనుమతులు 30 లక్షల నిధుల దుర్వినియోగం ఆరోపణలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-




సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిపై (డిఎంహెచ్ఓ) తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి. నకిలీ డాక్టర్లు, రేడియాలజిస్టులకు అనుమతులు మంజూరు చేసినట్టు, అలాగే ఎన్‌హెచ్ఎం, కోవిడ్-2023 నిధుల్లో సుమారు రూ.30 లక్షల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలను తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీలకు మెయిల్ ద్వారా, అలాగే జిల్లా కలెక్టర్‌కు వాట్సప్ ద్వారా ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. నకిలీ డాక్టర్లు, సర్టిఫికెట్ లేని రేడియాలజిస్టులకు అనుమతులు ఇచ్చిన డిఎంహెచ్ఓ చర్యలపై శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆపిల్ స్కానింగ్ సెంటర్, సాయి గణేష్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, శ్రీకృష్ణ హాస్పిటల్, శరత్ కార్డియాక్ సెంటర్ లాంటి పలుచోట్ల నిబంధనలు లేని విధంగా అనుమతులు ఇచ్చినట్టు ఆరోపణలు ఉన్నాయి. లంచాల కోసం రెన్యూవల్ చేసారని, తప్పుడు డాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లతో పనిచేస్తున్నవారికి అనుమతులు ఇవ్వడం ప్రజల ఆరోగ్యాన్ని హానికరంగా మలచుతుందని మధు పేర్కొన్నారు.చట్టపరమైన చర్యల దిశగా పిసిపిఎన్డిటి చట్టం, ఐపిసి/బిఎన్ఎస్ సెక్షన్ల ప్రకారం సంబంధిత అధికారిపై, నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అవసరమైతే సస్పెన్షన్, శాఖపరమైన విచారణ, ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఆరోపణలున్న హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయాలన్నారు."ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న అక్రమాలకు ఇక శాసనం చెప్పాలి" అంటూ సూర్యాపేట ప్రజలు, యువజన సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.



# ప్రజా గొంతుక వార్త కి స్పందన

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండలం ముప్పిరీతోట గ్రామంలో కార్యదర్శి విధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శి పై ప్రజా గొంతులో వార్త ప్రచురితం అయినందున ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు వార్తకు స్పందనగా ముప్పిరితోట కార్యదర్శి కి మెమో జారీ చేసినట్టు గా విశ్వనీయ సమాచారం...

# ఇంటింటికిఇంకుడుగుంతఉండేలా ప్రభుత్వ నిబంధనలుపెట్టాలి

-సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం20 సంవత్సరాల క్రితం తన ఇంటిలోని ఇంకుడు గుంతనుపునః నిర్మాణం లో భాగంగా ఇసుక, కంకరతోనింపుతున్న రవీందర్ ముదిరాజ్భవిష్యత్తులో వర్షపు నీరే జీవనాధారం కావున ఇంకుడు గుంత ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా సంబంధిత శాఖకు ఆదేశాలు ఇవ్వండి లేఔట్ లు చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తేనే వారికి హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని సామాజిక,పర్యావరణ రక్షకుడు కోలా రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో 3000 అడుగులు వేసిన మూడు చుక్కల నీరు రాని పరిస్థితి కలుగుతుందని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉన్న చెరువుల పూడికలు తీసి లోతు పెంచాలని, ఇంకుడు గుంత ఉంటేనే మెట్రో వాటర్ వర్క్స్ శాఖ నీరు పంపే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి,తదుపరి ప్రతి ఒక్కరు కూడా ఇంకుడు గుంత తీసే విధంగా అవగాహన కల్పించాలని రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంట్లో ఇంకుడు గుంతలు పునరుద్ధరిస్తున్న పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోలా రవీంద్ర ముదిరాజ్ తన ఇంట్లో 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నూతనంగా కంకర ఇసుకతో పునః నిర్మాణం చేసి ఆదర్శనంగా నిలిచారు.. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ నగరం అంతా సీసీ రోడ్లు మయం వర్షం పడితే భూమిలోకి నీరు పోయే పరిస్థితి లేదు కావున ఉన్న చెరువులు కొన్ని మాయమైన వున్నా చెరువులలో ప్లాస్టిక్ చేరి వర్షపు నీరు ఇంకాకుండా గిన్నెలా ఉన్నా చెరువులలో ఉన్న పూడికను తొలగించి లోతు చేసినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయని,మరియు ఇళ్ల రిజిస్ట్రేషన్, ప్లాట్ల రిజిస్ట్రేషన్ కానీ ఇంకుడు గుంతలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులను సవరించాలని నూతనంగా ప్లాటింగ్ చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉంటేనే లేవటకు హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని ఆయన అన్నారు.సామజిక బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మాణచేయాలి: రవీందర్ ముదిరాజ్ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగానే కాకుండా సామాజిక పరంగా కూడా భారీ ఎత్తున చేపట్ట గలిగితే సరైన ప్రతి ఫలము పొందగలరని,.వర్షపునీటిని వృధాగా పోనీయకుండా ఎక్కడికక్కడ ఆ జలాలను ఇంకుడు గుంతల లోనికి చేర్చగలిగితే భూగర్భ జల మట్టం పెరగడానికి ఎంతగానో దోహదపడతాయని రవీందర్ ముదిరాజ్ అన్నారు.. ఆరుబయట, ఇళ్ల ప్రహరీ లోపల, బోర్ల చుట్టు పక్కల ఇంకుడు గుంటల నిర్మాణం చేపడితే భూగర్భ జలం పెరుగుతుంది. ఏటేటా తగ్గిపోతున్న భూగర్భ జలమట్టం వృద్ధికి ఇంకుడు గుంటలే శరణ్యం. వీటి నిర్మాణానికి చాలా తక్కువ ఖర్చు అవుతుంది. వీటిని నిర్మించి వృథా నీటిని వాటిలోకి పంపించడం ద్వారా ఆ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెంపొందించుకోవచ్చు. ఇంకుడు గుంటలు నిర్మించినందున ఆ చుట్టు ప్రక్కల పడిన వృధాగా పోయే వర్షపు నీరు ఆ గుంటలో చేరి భూగర్భ జల మట్టము పెరిగి ఇదివరకు ఎండిపోయిన గొట్టపు బావులు తిరిగి జలసిరితో నిండిన సందర్భాలు అనేకం ఉన్నాయని రవీందర్ ముదిరాజ్ కోరారు.

# ఇందిరమ్మఇండ్లఎంపికలో జరిగిన అవినీతిపై విజిలెన్స్,విచారణ,చెయ్యాలి.

డాక్టరు కురువ విజయ్ కుమార్.

ప్రజా గొంతుక ప్రతినిధి/జోగులాంబ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాల,జిల్లాలోనిఅన్నిమండలాలలోకేటాయించినఇందిరమ్మ ఇండ్లలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణజరిపించి,సొంతఇండ్లు లేని నిజమైన పేదలకుఇందిరమ్మఇళ్లనుకేటాయించాలనీ,పార్టీ నాయకులతో కలిసి, టిఆర్ఎస్,పార్టీనాయకులుడాక్టర్.కురువవిజయ్ కుమార్,జిల్లాకలెక్టర్,బిఎంసంతోష్,కువినతిపత్రంఅందజేశారు. అనంతరంఆయనమీడియాతోమాట్లాడుతూఅధికారనాయకుల వెంట ఉండేసొంతపక్కాఇండ్లు ఉన్న వ్యక్తులకు డబ్బు లు తీసుకొని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులుఉండేఇందిరమ్మకమిటీలనాయకులు ప్రతిపాదించిన వారికే ఇండ్లుకేటాయించినిజమైనపేదలకుఅన్యాయంచేస్తున్నారనీబిఆర్ఎస్పార్టీరాష్ట్రనాయకులుడాక్టర్.కురువవిజయకుమార్,డిమాండ్,చేశారు.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల సిఫారసు లెటర్లతోఇందిరమ్మఇండ్ల కేటాయింపుచేయడం అంటే ఇది ప్రజాపాలన ఎలాఅవుతుందనీఆయనప్రశ్నించారు.ప్రభుత్వం అంటే ప్రజలందరిదీఅని ఒక్కకాంగ్రెస్,పార్టీవారిది కాదనేవిషయాన్నిఅధికారులుదృష్టిలోఉంచుకొనిఅధికారపార్టీనాయకులు పెట్టే ప్రలోభాలకు గురికాకుండాఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పేదలకున్యాయంచేయాలనీ బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందనీ ఆయన అన్నారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పేనాయకులుప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా గ్రామాలలోగ్రామ సభలను పెట్టి అట్టిగ్రామ సభలలో ప్రజలందరినీ భాగస్వాములను చేసి అర్హులైన సొంత ఇండ్లు లేని నిజమైన పేదలకు ఎలాంటిఅవినీతి,పక్షపాతం,తారతమ్యాలులేకుండాఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరపాలని బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామనీ విజయ్ కుమార్ అన్నారు. ఈకార్యాక్రమంలోరాము,బీచుపల్లి,దానం,నరేష్,బాలస్వామి,రవి,నరసింహులు,లక్మన్న,తిమ్మప్పతదితరులు,పాల్గొన్నారు.

## టీఎన్జీఓస్ కాలనీకి నూతన సగర సంఘము సభ్యులు





**శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 13 (ప్రజాగొంతుక) :** టీఎన్జీఓస్ కాలనీకి నూతన సగర సంఘము కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఆవుల బాలరాజు సగర, ప్రధాన కార్యదర్శి గౌని చంద్రమౌళి సగర కోశాధికారి సశాని చంద్ర శేఖర్ సగరలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమకు అప్పగించిన భాద్యతను సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు రాష్ట్ర యువజన సంఘం నాయకులు అస్కాని రవీంద్ర సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం యువజన ప్రధాన కార్యదర్శి గౌని సాయికుమార్ సగర, సంఘం నాయకులు ఆవుల రాజన్న సగర, గుంటి శ్రీనివాస సగర, గుంటి చంద్రశేఖర్ సగర, ఆవుల గట్టయ్య సగర, ఆవుల బాలస్వామి సగర, కె సత్యనారాయణ సగర ,వేముల నాగేష్ సగర, గుంటి విజయ భాస్కర్ సగర, బండారి బాలరాజు సగర, ఎర్రం శెట్టి కురుమయ్య సగర, ఆవుల అంజన్ కుమార్ సగర, పట్నం మహేష్ సగర, కొమ్ముల మహేష్ సగర, వెంకటేష్ సగర శ్రీకాంత్ సగర తదితరులు పాల్గొన్నారు.

## పనులను వేగవంతంగా పూర్తి చేయాలి :

# కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 13 (ప్రజాగొంతుక) :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడా లో రూ 68.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కాలనీ వాసులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు..ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు కైలాష్ సింగ్,సుమన్,శ్రీకాంత్ రెడ్డి,బాల్లీ సింగ్, గోపాల్ ,గణేష్ సింగ్, రంజిత్ సింగ్, విశాల్, విక్కీ,శంకేష్,శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చందానగర్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించిన బిజెపి పార్టీ నేతలు

**శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 13 (ప్రజాగొంతుక) :** చందానగర్ పరిసర ప్రాంతాలలో ఉంటున్న సీనియర్ సిటిజన్స్ ,మహిళల అభ్యర్థన మేరకు మంగళవారం పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను తీర్చాలని ఉన్నతాధికారులను కోరిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చందానగర్ లో ఉంటున్నటువంటి పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎన్నో సంవత్సరాలుగా సరైన వసతులు లేక స్థానిక ప్రజలు ,సీనియర్ సిటిజన్స్ అనేక విధాలుగా ఇబ్బందులు పడడమే కాకుండా పార్కింగ్ సమస్య అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని రవి కుమార్ యాదవ్ తెలిపారు .ఈ విషయంపై స్థానిక పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన ద్వారా సంబంధిత అధికారులకు కార్యాలయ మార్పుకు సంబంధించిన విషయంపై చర్చించి పై అధికారులకు లేఖ ద్వారా ఆదేశాలు జారీ చేపించామని తెలుపుతూ ఈ కార్యాలన్నీ వెంటనే ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రాంతానికి లేదా ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ పై అంతస్తు నుండి గ్రౌండ్ ఫ్లోర్ కు మార్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కోరుతూ అవసరమైతే ఎంపీ తో ఉన్నతాధికారులతో మాట్లాడి మా యొక్క పూర్తి సహాయ సహకారాలు అందించి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలవకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఉండాలని పోస్ట్ మాస్టర్ వెంకటేష్ గౌడ్ ని కోరుతూ వినతి పత్రం అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ ,వెంకటేష్,కృష్ణమూర్తి, శేఖర్ ముదిరాజ్ ,శంకర్ రెడ్డి, పృద్వి గౌడ్, కృష్ణ కాంత్, మూర్తి ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధిక్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 13 (ప్రజాగొంతుక) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన కాలనీ కమిటీ సభ్యులు మంగళవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే గాంధీని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారికీ ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘం సభ్యులు వారధిగా నిలవాలని, కాలనీలో నెలకొన్న ఎటువంటి సమస్యలున్నతన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించడానికి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి,జనరల్ సెక్రెటరీ రవీందర్ రెడ్డి, ట్రెజరర్ విష్ణు వర్ధన్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ మండల కమిటీ నియామకం...

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని బిజెపి కమిటీ మండల అధ్యక్షుడు బంగారు మహేష్ అన్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండలం బిజెపి పూర్తి స్థాయి మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. బచ్చన్నపేట మండల బిజెపి కమిటీ మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షులు నలుగురు రాపల్లి చక్రపాణి. దాసారం ప్రవీణ్. మాడెల్ పాటి రమేష్. కందుకూరి నవీన్. జనరల్ సెక్రెటరీ మిన్నలపురం జలంధర్. గద్దరాజు. సెక్రటరీలు రావుల శ్రీకాంత్ రెడ్డి. పసుల కమలాకర్. నడి గొట్టు చిరంజీవి. దుగ్యాని తిరుపతి ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి. బీజేవైఎం ఉపాధ్యక్షుడు కక్కర్ల గణేష్. తదితరులు పాల్గొన్నారు.